# PRESS NOTE

TGRTC Increases Bus Frequency to Veeranari Chakali Ilamma Women's University

Hyderabad, September 26, 2026: In a significant step towards improving transportation facilities for students and staff, the Telangana State Road Transport Corporation (TGRTC) has increased the frequency of buses operating via the Osmania University (OU) Campus to Veeranari Chakali Ilamma Women's University (VCIWU), Koti, with effect from September 27, 2026.

The enhanced bus service is expected to provide greater convenience and improved connectivity, particularly for Postgraduate students residing on the Osmania University Campus, as well as other students and staff commuting between the OU Campus and VCIWU.

Vice-Chancellor Prof. Surya Dhananjay expressed her happiness over the development and conveyed her sincere gratitude to the Hon'ble Minister for Roads & Transport, Sri Ponnam Prabhakar garu; TGRTC Managing Director Sri V. Nagi Reddy garu; Executive Director (Greater Hyderabad Zone–GHZ) Sri Anchuri Sridhar garu; and other officials for their positive response and support in addressing the transportation needs of the University community.

Registrar Prof. Gaddam Mallesham stated that the increased frequency of buses would facilitate smooth daily commuting, reduce inconvenience for students and staff, and support their regular participation in academic and other University activities.

The University administration welcomed the initiative and encouraged all students and staff to make full use of the enhanced public transportation facility.
The University expressed the hope that improved connectivity between the Osmania University Campus and VCIWU, Koti, would further contribute to the convenience, safety and overall well-being of the students and the University community.

-Veeranari Chakali Ilamma Womens University (VCIWU)


వీరనారి చాకలి
ఐలమ్మ ఉమెన్స్
యూనివర్శిటి
VCIWU
3K
అఫ్జల్‌గంజ్
AFZALGUNJ


KG
కుషాయిగూడ
వీరనారి చాకలి
ఐలమ్మ ఉమెన్స్
యూనివర్శిటి
3K
అఫ్జల్‌గంజ్
AP36Z
0206

<u>ప్రెస్‌నోట్</u>

**వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ విద్యార్థులకు శుభవార్త. టీజీఎస్‌ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంపు!**

ఓయూ క్యాంపస్ నుంచి వీసీఐడబ్ల్యూయూకు మెరుగైన రవాణా సౌకర్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 26: విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGRTC) కీలక నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ (OU) క్యాంపస్ మీదుగా వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (VCIWU), కోటి వరకు నడిచే బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచింది. పెంచిన బస్సు సర్వీసులు సెప్టెంబర్ 27, 2026 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఈ నిర్ణయంతో ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో నివసిస్తున్న పీజీ విద్యార్థులతో పాటు, వీసీఐడబ్ల్యూయూకు రాకపోకలు సాగించే ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి మరింత మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. రోజువారీ ప్రయాణంలో ఇబ్బందులు తగ్గడంతో పాటు విద్యార్థులు విద్యా, ఇతర విశ్వవిద్యాలయ కార్యకలాపాలకు సకాలంలో హాజరయ్యేందుకు ఈ సర్వీసులు దోహదపడనున్నాయి.

వీసీఐడబ్ల్యూయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, యూనివర్సిటీ రవాణా అవసరాలపై సానుకూలంగా స్పందించి సహకరించిన గౌరవనీయులైన రోడ్లు, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. నాగి రెడ్డి గారు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అంచూరి శ్రీధర్ గారు, ఇతర అధికారులు అందించిన సహకారం, సానుకూల స్పందనకు ధన్యవాదాలు తెలిపారు.

వీసీఐడబ్ల్యూయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం మాట్లాడుతూ, బస్సుల ఫ్రీక్వెన్సీ పెంపుతో విద్యార్థులు, సిబ్బంది రోజువారీ రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు విద్యా, ఇతర యూనివర్సిటీ కార్యకలాపాల్లో వారి భాగస్వామ్యానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

యూనివర్సిటీ పరిపాలన టీజీఎస్‌ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెంచిన బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.
ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్–వీసీఐడబ్ల్యూయూ, కోటి మధ్య మెరుగైన బస్సు కనెక్టివిటీ విద్యార్థుల సౌకర్యం, భద్రత, సంక్షేమానికి మరింత దోహదపడుతుందని యూనివర్సిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.

**-వీరానారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం**


KG
3K
AFZALGUNJ
AP36 Z
0206


వీరనారి చాకలి
ఐలమ్మ ఉమెన్స్
యూనివర్శిటి
VCIWU
3K
అఫ్జల్‌గంజ్
AFZALGUNJ
3K
అఫ్జల్‌గంజ్
AFZALGUNJ